# చదవాలి చదవాలి – ఎదగాలి

పల్లవి : చదవాలి చదవాలి

చక్కగా చదువుకుని ఎదగాలి ..చదవాలి..

చరణం: సంస్కారమిస్తుంది చక్కనైన ఈ చదువు

జ్ఞానాన్ని ఇస్తుంది విలువైన ఈ చదువు ..సంస్కార..

చదువుతో జయిస్తా – నే చదువుతో గెలుస్తా

చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

చరణం: ఉపాధి కల్పిస్తుంది ఉన్నతమైన చదువు

అభివృద్ధిన నడుపుతుంది అనుభవమైన చదువు ..ఉపాధి..

చదువుతో జయిస్తా – నే చదువుతో గెలుస్తా

చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

చరణం: మనోబలం ఇస్తుంది మార్గదర్శపు చదువు

మంచి మనిషిగ నిలుపుతుంది మేలైన చదువు ..మనో బలం..

చదువుతో జయిస్తా – నే చదువుతో గెలుస్తా

చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com